## బాలికల్లో రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన సదస్సు




**రామచంద్రాపురం, ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర)**
సమాజంలో మహిళల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం శ్రీ వత్సల్ గురుకుల్ విద్యాలయంలో "మెన్స్ట్రువల్ హైజీన్ "పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ శరవణ కుమార్ మాట్లాడుతూ బాలికలకు రుతుక్రమం అనేది సహజమైన శారీరక ప్రక్రియ అని, దాని గురించి ఎలాంటి అపోహలు లేదా భయాలు కలిగి ఉండాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు మాట్లాడుతూ రుతుక్రమ పరిశుభ్రతను నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలువస్తాయని, వాటి నివారణ చర్యల పై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం ద్వారా ఆత్మ విశ్వాసంతో విద్య, క్రీడలు మరియు ఇతర కార్యకలాపాల్లో ముందుకు సాగవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, శ్రీ వత్సల్ గురుకుల్ విద్యాలయ యాజమాన్యం, ఉపాధ్యాయిల మరియ విద్యార్థినులు పాల్గొన్నారు.

## రాజనాలబండపై సత్యప్రమాణాల జోరు....

### వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ప్రసన్న ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి ఆగస్టు 1 సద్భావన ప్రజాభాధ్యత :**
మండలంలోని ప్రసిద్ధ రాజనాలబండలో శనివారం సత్యప్రమాణాలు నిర్వహించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్థానిక ప్రాంతాలతో పాటు ఇతర జిల్లాలు,రాష్ట్రాల నుంచి కూడా భక్తులు చేరుకుని రాజనాలబండపై వెలసిన శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి అభిషేకం,అలంకరణ,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సత్యప్రమాణాలకు వచ్చిన భక్తులు స్వామివారి సన్నిధిలో తమ ప్రమాణాలు చేశారు. కొందరు తమకు పోయిన నగదు,వస్తువుల విషయమై సత్యప్రమాణాలు చేయగా,మరికొందరు విచారణ అనంతరం మరో తేదీకి వాయిదా వేసుకుని వెళ్లారు.ఈ సందర్భంగా కలికిరి మండలం గుప్పపాళ్యానికి చెందిన ఓ కుటుంబం తమ చంద్రహారం దొంగిలించబడిందని సత్యప్రమాణం కోసం ఆలయానికి వచ్చింది.అలాగే చౌడేపల్లి మండలం మల్లువారిపల్లికి చెందిన శంకర్‌కు చెందిన సుమారు రూపాయలు 2 లక్షల విలువైన మూడు హెచ్ఎఫ్ ఆవులు దొంగిలించబడిన ఘటనకు సంబంధించి, సింగిరివారిపల్లి,మిట్టపల్లి గ్రామాలకు చెందిన వారు కూడా సత్యప్రమాణం కోసం హాజరయ్యారు.సత్యప్రమాణాలకు వచ్చిన వారి వివరాలను ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి విచారించి,ఆలయ సంప్రదాయాల ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు,ఆలయ సిబ్బంది,స్థానిక ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కదిరిలో నివ్య మారుతి సుజుకి కార్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే





**కదిరి ,ఆగస్టు, 1 ,(విజన్ ఆంధ్ర)**
కదిరి పట్టణం మదనపల్లి రోడ్డులోని మైనార్టీ ఫంక్షన్ హాల్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన నివ్య మారుతి సుజుకి కార్ షోరూంను కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చెంచయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కదిరిలో కొత్త వ్యాపార సంస్థలు ఏర్పడడం ప్రాంతీయ అభివృద్ధికి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల పెరుగుదలకుదోహదపడుతుందని పేర్కొన్నారు. నివ్య మారుతి సుజుకి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## బాలల అక్రమ రవాణా నిర్మూలనకు జిల్లా స్థాయిలో కార్యాచరణ

### ప్రగతి సంస్థ తిరుపతి జిల్లాలో అవగాహన, రక్షణ, పునరావాసం, న్యాయ సహాయంపై ప్రత్యేక దృష్టి.






**శ్రీకాళహస్తి, ఆగస్టు 01, (విజన్ ఆంధ్ర)**
ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలల అక్రమ రవాణా నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా ప్రారంభమైన జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లాలో ప్రగతి సంస్థ ప్రత్యేక కార్యాచరణను ప్రారంభించింది. బాలల అక్రమ రవాణా నివారణ, ప్రజల్లో అవగాహన కల్పించడం, బాధిత బాలలను రక్షించడం, వారికి సమగ్ర పునరావాసం కల్పించడం, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖతో సమన్వయంగా విస్తృత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర ప్రజా ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అక్రమ రవాణా ప్రమాదంలో ఉన్న పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయడం ద్వారా పిల్లలు విద్యకు దూరం కాకుండా చర్యలు చేపట్టనున్నారు. అలాగే బాలల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అవసరమైన న్యాయపరమైన జోక్యాన్ని కూడా కొనసాగించనున్నారు.
న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా లో నాలుగు రోజుల పాటు నిర్వహించిన "ఎన్సురింగ్ చైల్డ్ రైట్స్ , పోటెన్టీయల్ అండ్ ప్రాస్పెరిటీ " జాతీయ సదస్సులో ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలోని 782 జిల్లాలకు చెందిన భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న 250కు పైగా స్వచ్ఛంద సంస్థల జాతీయ నెట్‌వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి )లో ప్రగతి సంస్థ భాగస్వామ్య సంస్థగా కొనసాగుతోంది. జేఆర్‌సీ ప్రపంచంలో బాలలపై జరిగే నేరాలకు వ్యతిరేకంగా అతిపెద్ద న్యాయపరమైన జోక్య కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. జేఆర్‌సీ భాగస్వామ్య సంస్థల సమిష్టి కృషితో 2023 ఏప్రిల్ నుండి 2025 డిసెంబర్ వరకు దేశవ్యాప్తంగా 1,22,516 మంది బాలలను అక్రమ రవాణా నుంచి రక్షించడం గొప్ప విజయంగా నిలిచింది.
ఈ సందర్భంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ శ్రీ కె.వి. రమణ మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా భారతదేశం ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన సామాజిక సమస్యల్లో ఒకటని అన్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ప్రతి గంటకు 11 మంది పిల్లలు అదృశ్యమవుతుండగా, వారిలో చాలామంది అక్రమ రవాణా బారిన పడుతున్నారని తెలిపారు. ప్రపంచంలో ఆయుధాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా తర్వాత మానవ అక్రమ రవాణా మూడో అతిపెద్ద సంఘటిత నేరమని, ఇందులో మహిళలు, పిల్లలే ఎక్కువగా బాధితులవుతున్నారని పేర్కొన్నారు.
అక్రమ రవాణాదారులు ఎక్కువగా అపరిచితులు కాకుండా స్థానికంగా పరిచయం ఉన్న వ్యక్తులే ఉద్యోగాలు, విద్య, మంచి భవిష్యత్తు పేరుతో పేద కుటుంబాల పిల్లలను మోసగించి లైంగిక దోపిడీ, బలవంతపు శ్రమ, బాల కార్మిక వ్యవస్థలోకి నెట్టివేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
బాలల అక్రమ రవాణా నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, ప్రమాదంలో ఉన్న పిల్లలు మరియు కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయడం, అక్రమ రవాణాకు గురైన బాలలను రక్షించి వారికి న్యాయ సహాయం, సమగ్ర పునరావాసం అందించడం, నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత శాఖలతో సమన్వయంగా పనిచేయడం ప్రగతి సంస్థ ప్రధాన లక్ష్యమని శ్రీ కె.వి. రమణ తెలిపారు. బాలల అక్రమ రవాణా నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

## మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**తిరుపతి, ఆగస్ట్ 01,(విజన్ ఆంధ్ర)**
మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు గోడ్డిండ్ల ఆధ్వర్యంలో తిరుపతి తీర్థకట్ట వీధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మన తిరుపతి ప్రెస్ క్లబ్ పాత్రికేయుల సహకారంతో శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రేమతో అన్నప్రసాదాన్ని పంపిణీ చేసి ఆధ్యాత్మిక సేవలో భాగస్వాములయ్యారు.
ఈ సందర్భంగా మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు తపసి మురళి రెడ్డి మాట్లాడుతూ, తొలి ఏకాదశి వంటి పవిత్రమైన రోజు నుండి ప్రతి శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో శుభసూచకమని,



భక్తులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా మన తిరుపతి ప్రెస్ క్లబ్ వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతోందని,.సామాజిక సేవలో పాత్రికేయులు కూడా ముందుండాలని, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత చేరువ కావాలన్నదే ప్రెస్ క్లబ్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు గొడ్డిండ్ల, ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు పొన్నా రవికుమార్, , అనిల్ రాయల్, ప్రెస్ క్లబ్ అడ్వైజర్ శ్రీకాంత్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వారి తల్లి గొడ్డిండ్ల రెడ్డమ్మ, తపసి వరలక్ష్మి రెడ్డి,టి ప్రియాంక రెడ్డి, వైష్ణవి రెడ్డి, మోహనాచారి, కుంచపు శంకర్ మరియు ఆలయ ధర్మకర్త వినోద్ రాయల్, పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులు మరియు భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిపూర్వక వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

## కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేసిన ఏపీ డబ్ల్యూజెఎఫ్ నాయకులు

**మదనపల్లి,ఆగస్టు 01,(విజన్ ఆంధ్ర)**
ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు జూలై 31న రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలలో, రెవిన్యూ డివిజన్ కేంద్రాలలో, నియోజకవర్గాలలో, కొన్ని జిల్లాలలో మండల కేంద్రాల్లో జర్నలిస్టులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా
ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీ బీజేఏ సంఘాల ప్రతినిధులు అన్నమయ్య జిల్లా కేంద్ర మదనపల్లి కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేష్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్ రాయల్ మాట్లాడుతూ...జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, జర్నలిస్టులకు కార్మిక భీమా సదుపాయం, వర్కింగ్ జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు, జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీతోపాటు జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు, సి ఆర్ మీడియా అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు, కొత్త జిల్లాలు



ఏర్పడిన నేపథ్యంలో తదనుగుణంగా జిల్లాల్లో సమాచార శాఖను బలోపేతం చేసి జర్నలిస్టులకు అవసరమైన సదుపాయాల కల్పన, జర్నలిస్టుల స్థితిగతుల అధ్యయనం కోసం మీడియా కమిషన్ ఏర్పాటు, వృద్ధాప్యంలోని జర్నలిస్టులకు వృద్ధాశ్రమ నిర్మాణం తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిబిజేఏ జిల్లా అధ్యక్షుడు రెడ్డి ప్రసాద్, ఏపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యదర్శి హిదాయతుల్లా (అప్పా) నక్కింటి రవీంద్ర, సలీం, శ్రీనివాసులు, నానబాల కుమార్, లక్ష్మీపతి, నవీన్, కళ్యాణ్, గురు ప్రసాద్, విజయ్, రెడ్డి శేఖర్ పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## వలస బాట పడుతున్న ఉపాధి వ్యవసాయ కూలీలు

### జిల్లా కలెక్టర్, పీడీ వెంటనే చర్యలు తీసుకోవాలి



**కదిరి, ఆగస్టు, 1,(విజన్ ఆంధ్ర)**
జిల్లా వ్యాప్తంగా గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు తీవ్రంగా తగ్గిపోవడంతో వేలాది మంది కూలీలు జీవనోపాధి కోసం బెంగళూరు, చెన్నై, కేరళ తదితర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి. కదిరప్ప ఆందోళన వ్యక్తం చేశారు.
జిల్లాలోని అనేక గ్రామాల్లో వ్యవసాయ పనులు లేకపోవడం, గ్రామీణ ఉపాధి పనులు తగిన స్థాయిలో అందుబాటులో లేకపోవడం వల్ల పేద కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని అన్నారు. గ్రామాల్లో ఉపాధి కూలీలకు పని దొరక్క రోజువారీ ఆదాయం పూర్తిగా కోల్పోయిన కూలీలు కుటుంబ పోషణ కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందన్నారు.వలసల కారణంగా అనేక కుటుంబాలు విడిపోతున్నాయి. చిన్నారుల చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయి. వృద్ధులు, మహిళలు గ్రామాల్లోనే ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, వ్యవసాయ కూలీలు ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి అసంఘటిత రంగంలో తక్కువ వేతనాలకు, ఎక్కువ గంటలు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. సరైన వసతి, ఆరోగ్య సదుపాయాలు, భద్రత లేకపోవడంతో వలస కూలీలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.
వ్యవసాయ కూలీలు కు రోజువారీ ఆదాయం లేక కుటుంబాలు అప్పులపాలవుతున్నాయి. పిల్లల విద్య, వైద్య ఖర్చులు, నిత్యావసరాల కొనుగోలు కూడా భారంగా మారింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలహీనపడటంతో స్థానిక ఉపాధి అవకాశాలు మరింత తగ్గిపోతున్నాయి.
జిల్లా పరిపాలన తక్షణమే స్పందించి శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామపంచాయతీలలో అవసరమైన ఉపాధి పనులను ప్రారంభించి, పని కోరిన ప్రతి అర్హులైన కూలీకి పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద కూలీల జీవనోపాధిని కల్పించాల్సిన ప్రభుత్వ జిల్లా అధికారుల మీద బాధ్యత అని పేర్కొన్నారు
జిల్లా కలెక్టర్, జిల్లా పీడీ వెంటనే సమీక్ష నిర్వహించి ఉపాధి అవకాశాలు విస్తరించేలా చర్యలు తీసుకోకపోతే ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## పాలపాటి తిండి ఆంజనేయస్వామి శ్రావణమాసం పోస్టర్లు ఆవిష్కరణ, ఎమ్మెల్యే

**కదిరి,ఆగస్టు 1, (విజన్ ఆంధ్ర)**
శ్రావణ మాస మహోత్సవాల విజయవంత నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శనివారం
కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు మండల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పాలపాటి దీన్నే ఆంజనేయస్వామి ఆలయాన్ని కదిరి శాసనసభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు.
ఈ సందర్భంగా ఆలయంలో ఏటా నిర్వహించే శ్రావణ మాస మహోత్సవాల ఆహ్వాన పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆలయ అధికారులు, గ్రామ పెద్దలు, మండల నాయకులు, భక్తులతో కలిసి శ్రావణ మాస మహోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రావణ మాస మహోత్సవాలకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో



చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల సూచనల మేరకు అన్నదాన కేంద్రం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి, అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎంఎస్ పార్థసారథి, నియోజకవర్గ పరిశీలకులు శ్రీ చెంచయ్య నాయుడు, ఆలయ అధికారులు, గ్రామస్తులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సంపాదకీయం

## సీజేపీ సైలెంట్ ఉద్యమం

నీట్ పేపర్ లీకేజీ, విద్యా వ్యవస్థలోని లోపాలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నడిపిన ఉద్యమం ఇటీవల దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఉద్యమం పైకి ఆగినట్లు కనిపించినా, విశ్లేషకులు దీన్ని కేవలం తాత్కాలిక ఎత్తుగడగా చూస్తున్నారు. సీజేపీ ఇప్పుడు వ్యవస్థలో నిలబడి, ఎన్నికల్లో పోటీ చేసి, బీజేపీకి వ్యతిరేకంగా విస్తృత కూటమి నిర్మించాలని ప్రయత్నిస్తోందని తెలుస్తోంది.విద్యార్థుల నిరసనలు మంత్రి రాజీనామాకు దారితీశాయి. ఇది ఉద్యమకారులకు తక్షణ విజయంగా కనిపించినా, సీజేపీకి అసలు లక్ష్యం అంతకు మించినదని స్పష్టమవుతోంది. రాజీనామా తర్వాత ప్రధాన ఇష్యూ కనుమరుగైంది. విద్యార్థులపై అనేక కేసులు నమోదయ్యాయి. దాడులు, రాళ్లు విసిరినవారిని గుర్తించడంతో పలువురు మళ్లీ ఉద్యమానికి రావడం కష్టమైంది. ఫలితంగా బహిరంగ నిరసనలు ఆగిపోయాయి. అయినా సీజేపీ సీనియర్ కార్యకర్తల కార్యకలాపాలు ఆగలేదు. వారు వివిధ వ్యక్తులను కలుస్తూ, వ్యూహాలు రూపొందిస్తున్నారు.సీజేపీలో అశుతోష్ రాంకా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆప్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్న ఈయన ఇప్పుడు సీజేపీలో ప్రముఖంగా కనిపిస్తున్నారు. దీపికా బలీయ కూడా ముందుకు వచ్చారు. జాట్ సమాజానికి చెందిన ఈ మహిళా నేత ఇటీవల సంయుక్త కిసాన్ మోర్చా సమావేశానికి హాజరై కేంద్ర వ్యతిరేక స్వరం వినిపించారు. అక్కడే రైతు నేత రాకేశ్ టికాయత్‌ను కలిశారు. 2020?21 రైతు ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన టికాయత్‌తో సంపర్కాలు సీజేపీకి రైతు శక్తిని చేర్చుకునే అవకాశం కల్పిస్తున్నాయి. అంతకుముందు సమాజ్‌వాదీ పార్టీ నేతలు, ఆజాద్ సమాజ్ పార్టీ, ఆప్ నాయకులతోనూ చర్చలు జరిగాయి. యాంటీ బీజేపీ కూటమిని ఏర్పాటు చేసి ఏకీకృత పోరాటం చేయాలనే లక్ష్యంతో ఈ భేటీలు సాగుతున్నాయి. రాకేశ్ టికాయత్‌కు ఉత్తరప్రదేశ్ జాట్ సమాజంలో పట్టు ఉంది. అజీత్‌సింగ్, హరియాణాలోని ఓం ప్రకాశ్ చౌతాల కుటుంబం వంటి జాట్ నాయకులతో కలిసి కూటమి ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. యూపీలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జాట్ ఓట్లను బీజేపీ నుంచి దూరం చేయడమే లక్ష్యం.2021?22 రైతు ఉద్యమంలో ఢిల్లీకి వచ్చే రోడ్లు దిగ్బంధించిన అనుభవాన్ని సీజేపీ ఉపయోగించుకోవాలని చూస్తోంది. అప్పటి సంఘటనల్లో ఎర్రకోట వద్ద జరిగిన కొన్ని సంఘటనలు, ఒక ఉద్యమకారుడి మరణం వంటివి ఇప్పటికీ చర్చనీయాంశాలే. అయితే ప్రస్తుతం సీజేపీ మరింత విస్తృత బేస్ నిర్మించడంపై దృష్టి సారించింది. విద్యార్థుల్లోని యాంటీ మోదీ సెంటిమెంట్‌ను రైతు సంఘాలు, విపక్షాలతో కలిపి యూపీ, గుజరాత్, గోవా వంటి రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీని సవాలు చేయాలని భావిస్తోంది. ప్రాంతీయ పార్టీలకు లబ్ధి చేకూర్చే వ్యూహాలు రూపొందుతున్నాయి. కాంగ్రెస్ కూడా సీజేపీతో సఖ్యతగా వ్యవహరిస్తూ ప్రోత్సహిస్తోంది.మంత్రి రాజీనామాతో సీజేపీకి స్పష్టమైన విజయంగా చెప్పుకునే అవకాశం తగ్గింది. విద్యార్థుల ఉద్యమం ఆగిపోవడం, కేసులు నమోదు కావడం పెద్ద సవాళ్లు. అయినా సైలెంట్‌గా సాగుతున్న ప్రయత్నాలు, కీలక నేతల సంపర్కాలు చూస్తే ఉద్యమం పూర్తిగా ఆగిపోలేదని స్పష్టం. కొంతమంది జంతర్‌మందతర్ ఉద్యమం వద్ద రీల్స్ చేయడం ద్వారా ఫాలోవర్ల సంఖ్య పెంచుకున్నారు. ఓ మైనర్‌కు ఇన్‌స్టాలో మొదట 5 వేల మంది ఫాలోవర్లు ఉండేవారట. జంతర్‌మంతర్ వద్ద రీల్ చేసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయడంతో అతని ఫాలోవర్లు 7.5 లక్షలకు పెరిగారట. ఫాలోవర్ల పెరుగుదలతో కొందరు కొత్త ఫోన్ కొనుక్కుని అక్కడే విజయం సాధించానని చెప్పుకున్నారు. ఇలాంటి సంఘటనలు ఉద్యమం కంటే వ్యక్తిగత ప్రచారం, కంటెంట్ సృష్టి మీద దృష్టి పెట్టినట్లు అనిపిస్తుంది. ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లు యువతను ఆకర్షించి, వారిని వేదిక వద్దకు తీసుకువచ్చే శక్తిగా మారాయి.కొంతమంది దూషించి, ద్వేషపూరిత వ్యాఖ్యలతో రీల్స్ చేసి ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొన్నారు. అయినా కొందరు లబ్ధి పొందినట్లు కనిపిస్తోంది. ఇలాంటి విధానం ఉద్యమం యొక్క అసలు ఉద్దేశాన్ని దెబ్బతీస్తుంది.

## శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో వైభవంగా సహస్ర ఘటాభిషేకం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 1((విజన్ ఆంధ్ర) ప్రతినిధి):** శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, సహస్ర ఘటాలలో పవిత్ర జలాలను సిద్ధం చేసి స్వామివారికి ఘటాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

సహస్ర ఘటాభిషేకం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి విశేష అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ బి.కె. వెంకటేశులు, చైర్మన్ కే. సాయి ప్రసాద్, పాలకమండలి సభ్యులు గుర్రప్ప శెట్టి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు మాట్లాడుతూ, లోకకల్యాణం, ప్రజల సుఖశాంతులు, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థానం అధికారులు, సిబ్బంది కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సౌత్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జిగా పివివిఎస్ మూర్తి నియామకం

### జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్




**ఆత్మకూరు, ఆగస్టు 1 ((విజన్ ఆంధ్ర) విలేకరి)**

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్ హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అన్నవరం పివివిఎస్ మూర్తి ని సౌత్ ఇండియా ఆంధ్రప్రదేశ్ మీడియా ఇన్చార్జి గా నియమించినట్టు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా దేశ వ్యాప్తంగా విస్తరిస్తూన్నామని తెలిపారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఇన్చార్జిగా పివివిఎస్ మూర్తిని నియమించినట్లు తెలిపారు. మూర్తి గారు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన నేషనల్ ప్రెసిడెంట్ చెన్నుపాటి శ్రీకాంత్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. త్వరగా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా, డివిజన్, నియోజకవర్గం, మండలం, గ్రామాలలో కమిటీ లు వేసి మా సంస్థను విస్తృత ప్రజలకు చేరువగా ఉంటామని నేషనల్ ప్రెసిడెంట్ తో కలిసి ముందుకు నడుస్తానని తెలిపారు.

## మై భారత్ ఆధ్వర్యంలో ఘనంగా “నషాముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్“ కార్యక్రమం

**కదిరి, ఆగస్టు1((విజన్ ఆంధ్ర) ప్రత్యేక ప్రతినిధి)**

భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్, శ్రీ సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో కదిరి ఎస్. టి. ఎస్.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందు జిల్లా స్థాయి నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ డా. వి. సలీం బాషా, మై భారత్ కోఆర్డినేటర్ బిసాతి భరత్, ప్రముఖ వైద్యులు డా. మదన్ కుమార్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్ మరియు జయ మారుతి, పి. వెంకటేష్, మాజీ ఆర్మీ అధికారి నానీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని, మాదక ద్రావ్యాల వినియోగం యువత ఆరోగ్యం, కుటుంబం, సమాజం మరియు దేశ అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రతి యువకుడు మాదక ద్రావ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే “నషా ముక్త్ భారత్ వికసిత్ భారత్“ లక్ష్య సాధనలో భాగంగా ప్రజల్లో మాదక ద్రావ్యాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం అతిథులు, యువతతో కలిసి “నషాముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్“ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని యువత కోసం డిక్లమేషన్, కథా రచన, స్లోగన్ రచన, చిత్రలేఖనం, జానపద నృత్యాలు, జానపద గేయాలు, నూక్కడ్ నాటకాలు, షార్ట్ స్టోరీ తదితర పోటీలు నిర్వహించగా, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన యువతకు బహుమతులు ప్రదానం చేయగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో




జ్యూరీ సభ్యులు కవిత, యాసిన్, ఆదినారాయణ, హైదర్ అలీ, వాలంటీర్ వాసుదేవ్, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు సాయి కార్తిక్, అలాగే మై భారత్ వాలంటీర్లు, యువజన సంఘాల ప్రతినిధులు, ఎన్ఎస్ఎస్

## రూ.84,084 కోట్లతో ‘సముద్ర మంథన్’కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్




**న్యూఢిల్లీ, ఆగస్టు 1: (విజన్ ఆంధ్ర)**

దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంతో పాటు దేశీయ చమురు, సహజవాయువు ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో కేంద్ర మంత్రివర్గం ‘సముద్ర మంథన్’ జాతీయ సముద్రతీర అన్వేషణ పథకానికి ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో 203031 వరకు అమలు కోసం రూ.84,084 కోట్ల కేటాయింపుకు ఆమోదం లభించింది. ఇది భారత్ చేపడుతున్న అతిపెద్ద ఆఫ్‌షోర్ హైడ్రోకార్బన్ అన్వేషణ కార్యక్రమంగా ప్రభుత్వం పేర్కొంది.ఈ పథకం ద్వారా సముద్రతీర ప్రాంతాల్లో చమురు, సహజవాయువు అన్వేషణను వేగవంతం చేయడంతో పాటు ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించనున్నారు. లోతైన సముద్ర ప్రాంతాల్లో అన్వేషణ బావుల తవ్వకానికి అయ్యే వ్యయంలో 50 శాతం వరకు లేదా ఒక్కో బావికి గరిష్ఠంగా రూ.675 కోట్లు ప్రభుత్వ మద్దతు అందించనుంది. దీంతో అధిక



పెట్టుబడి, సాంకేతిక సవాళ్లు ఉన్న ఆఫ్‌షోర్ అన్వేషణలో పెట్టుబడిదారులకు ఊతం లభించనుంది.పథకంలో భాగంగా ఆధునిక సీస్మిక్ డేటా సేకరణకు రూ.28,534 కోట్లు, 60 లోతైన సముద్ర అన్వేషణ బావుల తవ్వకానికి రూ.43,200 కోట్లు, సామూహిక ఆఫ్‌షోర్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.10,000 కోట్లు, చమురుగ్యాస్ తయారీ, సేవా కేంద్రాల ఏర్పాటుకు రూ.2,000 కోట్లు కేటాయించారు. కృష్ణాగోదావరి, కావేరి, మహానది, అండమాన్ బేసిన్‌లలో అన్వేషణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు.‘సముద్ర మంథన్’ విజయవంతమైతే దేశీయ చమురు, గ్యాస్ ఉత్పత్తి ప్రస్తుతం ఉన్న 62 ఎంఎంటీఓఈ నుంచి 80 ఎంఎంటీఓఈకి పెరగడంతో పాటు హైడ్రోకార్బన్ నిల్వలు కూడా గణనీయంగా పెరుగుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. దీని వల్ల ఏటా సుమారు రూ.1 లక్ష కోట్ల మేర ముడి చమురు దిగుమతులు తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. ఈ పథకం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు తోడ్పడటంతో పాటు దేశ ఇంధన స్వావలంబనను మరింత బలోపేతం చేస్తుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.



## ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర













మొదటిపేజీ తరువాయి

**మోదీ విధానం ‘నేషన్ ఫస్ట్‘**


ప్రపంచం ఐటీ నుంచి ఏఐ వైపు అడుగులు వేస్తున్న సమయంలో దేశానికి ప్రధాని మోదీ లాంటి సమర్థ నాయకుడు అవసరం ఉందని సీఎం అన్నారు. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నాలుగో స్థానానికి తీసుకొచ్చారని కొనియాడారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడు మోదీనేనని అన్నారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతన్న యుద్ధాల వల్ల భారత దేశంపై ఆ ప్రభావం పడకుండా చూడడంలో ప్రధాని మోదీ సక్సెస్ అయ్యారని గుర్తు చేశారు. వివిధ దేశాల ప్రజలు సరైన నాయకత్వం కోసం.. సరైన నాయకుడు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో... భారత దేశానికి మోదీ రూపంలో అద్భుతమైన నాయకత్వం లభించిందని... ఇది దేశ ప్రజల అదృష్టమన్నారు. క్లిష్ట కాలంలో కూడా 144 కోట్ల భారత ప్రజల ఆశలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాని మోదీ ఒక్కరి వల్లే సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. మోదీని విమర్శించే వారికి కూడా ఆయన చేసిన మంచి... దేశానికి చేసిన సేవలు తెలుసని చెప్పారు. ప్రధాని మోదీకి దేశ ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ వంటి నాయకుణ్ని చూడలేదని, “రైట్ టైమ్... రైట్ ప్లేస్... రైట్ మ్యాన్“ మోదీయేనని వ్యాఖ్యానించారు.

**ఎయిర్ పోర్ట్ టెర్మినల్లో కళాకృతులను ఆసక్తిగా తిలకించిన ప్రధాని**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్‌ను ప్రారంభించిన అనంతరం చెక్-ఇన్ హాల్, ఆధునిక ప్రయాణికుల సదుపాయాలు, సాంకేతిక వ్యవస్థలను పరిశీలించారు. విమానాశ్రయ మాస్టర్ ప్లాన్, ఏవియేషన్ హబ్, ఏవియేషన్ ఎడ్యుసిటీ నమూనాలను జీఎంఆర్ ప్రతినిధులు వివరించారు. టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన భారీ వీడియో వాల్‌లో ప్రదర్శించిన ఉత్తరాంధ్ర చరిత్ర, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రికి వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలోని తెలుగు కళా సంపదను ప్రతిబింబించే కళాఖండాలను ప్రధాని ఆసక్తిగా



తిలకించారు. టెర్మినల్ నుంచి ఓపెన్‌టాప్ జీపులో సభా వేదికకు చేరుకునే మార్గం మధ్యలో గిరిజన మహిళలు.. విద్యార్థినులు చేసిన థింసా నృత్యంతో ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగత పలికారు. సభా ప్రాంగణానికి చేరుకున్న ప్రధానమంత్రికి ప్రజలు జాతీయ జెండాలు ఊపుతూ కరతాళధ్వనులతో స్వాగతం పలికారు. సభా వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొందూరు ఖాదీ శాలువాతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కలిసి



ఉత్తరాంధ్ర కళా వైభవానికి ప్రతీక అయిన బొబ్బిలి వీణను ప్రధానమంత్రికి జ్ఞాపికగా అందజేశారు. ఓపెన్ టాప్ జీపులో ప్రధాని మోదీ వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉన్నారు. వేదికపై గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**చంద్రబాబు కృషితోనే ఏపీకి పెట్టుబడుల వెల్లువ: ప్రధాని ప్రశంసలు**

రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కార్‌లో కీలక భాగస్వాములుగా ఉన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పెట్టుబడులుఉపాధిఅభివృద్ధి అనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయని, ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, చివరికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి నమూనాను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రధాని మోదీ ప్రశంసించారు.



## ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని

# ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్

**రాజమండ్రి, ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర) :**

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారిఅభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది.

100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ చో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.




## వాలీబాల్ పోటీల్లో జీఎంసీ కి రన్నరప్ స్థానం.



**గుంటూరు, ఆగస్ట్ 01. (విజన్ ఆంధ్ర).**

డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నిర్వహించిన పీజీ అంతర్ కళాశాల క్రీడల్లో గుంటూరు మెడికల్ కళాశాల వాలీబాల్ జట్టు రన్నరప్ గా నిలిచింది. పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో ఈ పోటీలు జరిగాయి. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి. సుందరాచారి, ఇతర అధ్యాపకులు క్రీడాకారులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ట్రోఫీని ప్రిన్సిపల్ కు అందజేశారు.

## గ్రూప్-1 ట్రైనీలకు జిల్లా ఎస్పీ సూచనలు.




**గుంటూరు, ఆగస్ట్ 01. (విజన్ ఆంధ్ర)**

గుంటూరు జిల్లా పోలీసు కార్యా లయంలో 2023 గ్రూప్-1 ట్రైనీ అధికారులకు ప్రాక్టికల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందల్ పాల్గొని శాంతిభద్రతలు, ప్రభుత్వ విధానాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై మార్గదర్శనం చేశారు. రాజకీయ ఒత్తిళ్లను అధిగమిస్తూ చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అంకితభావంతో సేవలందించే అధికారులుగా ఎదగాలని ట్రైనీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రమణమూర్తి, ఎస్ పి డి ఎస్ పి అలహరి శ్రీనివాస్, ఐటీ కోర్ సీఐ నిస్సార్ భాష, ఆర్ఐలు సురేష్ బాబు, శ్రీహరి రెడ్డి, కృష్ణయ్య, ట్రైనింగ్ సూపర్వైజర్ చిన్నబాబు,31 మంది ట్రైన్ అధికారులు పాల్గొన్నారు.

## ఆగస్టు 20, 21న రాష్ట్ర మహాసభలు.. మంగళగిరిలో గోడపత్రాల ఆవిష్కరణ

### - ఆటో కార్మికుల హక్కుల సాధనకు ఐక్యమవుదాం విశాఖ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**మంగళగిరి ఆగస్ట్ 01 (విజన్ ఆంధ్ర)**

రాష్ట్రంలోని ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన లక్ష్యంగా ఆగస్టు 20, 21 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన గోడపత్రాలను శనివారం మంగళగిరిలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆగస్టు 20న వేలాది మంది ఆటో కార్మికులతో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. 21న రాష్ట్ర ప్రతినిధుల మహాసభలో ఆటో కార్మికుల సమస్యలు, భవిష్యత్ పోరాట కార్యాచరణపై కీలక తీర్మానాలు చేయనున్నట్లు చెప్పారు. ప్రమాదవశాత్తు మరణించిన ఆటో కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షలు, సహజ మరణానికి



రూ.5 లక్షల నష్టపరిహారం అందించే ప్రత్యేక భీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంగ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. 'వాహన మిత్ర' పథకం పునరుద్ధరణ, సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఈ-చలానాలకు సంబంధించిన జీవో నంబర్లు 21, 31 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుతో ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతిందని, వారికి ఆర్థిక భరోసాగా నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే భారీ చలానాలు, జరిమానాలను ఉపసంహరించి ఆటో కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేడ హనుమంతరావు, నియోజకవర్గ అధ్యక్షుడు నందం బ్రహ్మేశ్వరరావు, సహాయ కార్యదర్శి బాపనపల్లి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ ఎయిమ్స్ ఆటో యూనియన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి గోళ్ళ సుందర్రావు, ఎయిమ్స్ అంబులెన్స్ యూనియన్ అధ్యక్షుడు సుధీర్, కార్యదర్శి విజయ్, సభ్యులు దుర్గాప్రసాద్, లక్ష్మారెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గోరింటాకు రంగుల్లో ఆషాఢ సంబరాలు




**చౌటుప్పల్, ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర)**

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని మార్కండేయ నగర్‌లో గల జేబీఎం ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుంటూ సంప్రదాయ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ గంగాపురం నిర్మల మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం తెలుగు సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. గోరింటాకు సౌందర్యానికి ప్రతీకగా నిలవడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. విద్యార్థినుల్లో మన సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు వారిలో స్నేహభావం, ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాపురం జంగయ్య, ఉపాధ్యాయులు మాధవి, రంజిత్, యువరాజు, స్వాతి, జ్యోతి, మమతతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞుడను : నరాల శెట్టి ప్రకాష్ రావు

**బాపట్ల ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర)**

బాపట్ల మాజీ మున్సిపల్ చైర్మన్, బాపట్ల మాజీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఇంచార్జ్ చైర్మన్ గా ను,37 ఏళ్ల రాజకీ యంలో తనదైన శైలితో నడిచిన వ్యక్తి గా తెలుగుదేశం నాయకులు నరాల శెట్టి ప్రకాశరావు నిలిచారు. శనివారం నరాల శెట్టి ప్రకాశరావు 62 వ జన్మదినోత్సవ వేడుకలు తన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. నరాల శెట్టి జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ సభ్యులు, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పాల్గొని మాజీ చైర్మన్ చేత కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫ ర్ అసోసియేషన్ సభ్యులు, కాపు సంఘ నాయకులు. పలువురు సభ్యులు పుష్పగుచ్చలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు పార్టీ శ్రేణులు, నాయకులు, అధికారులు, ప్రభుత్వ సిబ్బంది నరాల శెట్టి ప్రకాష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రభుత్వ ఆదేశాల ప్రకారం యుద్ధ ప్రాతిపదికన లబ్ధిదారులకు నూరుశాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలి:

**- సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ అందించాలి:**
**- బాపట్ల లో ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ : కమిషనర్ హాసిని:**



**బాపట్ల ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశాల మేరకు బాపట్ల పురపాలక సంఘ పరిధిలో శనివారం తెల్లవారుజాము నుంచే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ముమ్మరంగా సాగుతోంది. బాపట్ల పురపాలక సంఘ పరిధిలో 17వ వార్డు అక్బర్ పేట నందు మున్సిపల్ కమిషనర్ ఎం. హాసిని స్వయంగా లబ్ధిదారుల గృహాల వద్దకు వెళ్లి పెన్షన్ నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "ప్రభుత్వ ఆదేశాల ప్రకారం యుద్ధ ప్రాతిపదికన లబ్ధిదారులకు నూరుశాతం పెన్షన్ల పంపిణీ ఈ రోజే పూర్తి చేయాలి. సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ అందించాలని ఆదేశించారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి ఆంద్రెయ, రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## గంజాయి వంటి మాదకద్రవ్యాలు నియంత్రణకు అధికారులంతా సమష్టిగా కృషి చేయాలి




**- మాదక ద్రవ్యాలకు బానిస లు కాకుండా యువతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉంది**

**బాపట్ల ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర)**

గంజాయి వంటి మాదకద్రవ్యాలు నియంత్రణకు అధికారులంతా సమష్టిగా కృషి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లాస్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా యువతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. పట్టణ, గ్రామాలు, విద్యా సంస్థలలోనూ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గడచిన నెల రోజుల్లో 132 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. గ్రామాలలో ప్రజలను చైతన్య పరచాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇప్పటికే ఈగల్ పల్లె పాట పేరుతో 445 మందిని చైతన్య పరిచామన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు వినియోగించడానికి అనుకూలత ప్రాంతాలుగా 50 ఉన్నట్లు గుర్తించామని, అక్కడ సీసీ కెమెరాలు అవసరం అన్నారు. డి అడిక్షన్ సెంటర్లో సమర్థంగా నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలు గాకుండా యువతను కాపాడటం అధికారుల బాధ్యతగా వివరించారు. 15 డ్రోన్ కెమెరాలతో డ్రోన్ సర్వేలెన్స్ నిర్వహిస్తున్న తీరును పోలీసు అధికారులు వివరించారు. కాసో విధానం ద్వారా 55 ప్రాంతాలను చుట్టుపట్టి విస్తృతమైన తనిఖీలు చేశామని అధికారులు నివేదించారు. ఈ సమావేశంలో డి టి ఓ పరంధామ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, ఆర్డీవోలు, డీఎస్పీలు, కమిటీలోని అనుబంధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సేవా దృక్పథం అందరికీ ఆదర్శం : డా.సుందరాచారి.



**గుంటూరు, ఆగస్ట్ 01. (విజన్ ఆంధ్ర)**

గుంటూరు మెడికల్ కళాశాల 1990 ఎంబీబీఎస్ పూర్వ విద్యార్థుల సేవలను ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి. సుందరాచారి అభినందించారు. వారి విరాళాలతో పాథాలజీ మ్యూజియం ఆధునికీకరణ, లెక్చర్ హాల్, వాక్-ఇన్ స్టోర్, రికార్డు గది పునరుద్ధరణ పనులు పూర్తయ్యా యని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు విద్యార్థులకు మెరుగైన బోధన వాతావరణం కల్పిస్తాయని, పూర్వ విద్యార్థుల సేవా దృక్పథం ఇతరులకు ఆదర్శమని ప్రశంసించారు.

## రేపల్లెలో టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ



**రేపల్లె, ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర)**
టీబీ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడుతూ, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య సూచించారు. శ్రీరామానంద సరస్వతి స్వామీజీ దివ్య ఆశీస్సులతో, రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు రామానంద ట్రస్ట్, వాడరేవుచీరాల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ బ్రాంచ్ ద్వారా శుక్రవారం రేపల్లె బ్లడ్ బ్యాంక్‌లో మొత్తం 35 మంది టీబీ బాధితులకు పోషక పదార్థాలతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసంతం మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనల మేరకు మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. త్వరలోనే టీబీ రహిత, క్షయ వ్యాధి రహిత భారతదేశాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ద్వారా అందిస్తున్న సహాయాన్ని టీబీ బాధితులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాధిగ్రస్తులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు బయటకు వెళ్లే సమయంలో మాస్క్ ధరించాలని, ఇతరులకు వ్యాధి వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్‌టీఈపీ ద్వారా అందించే ఉచిత మందులను టీబీ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా క్రమం తప్పకుండా వినియోగించాలని ఎస్‌టీఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌టీఈపీ సిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్ చక్రధర్, శ్రీధర్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు డి.శ్రీనివాసరావు, సయ్యద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు.. సంక్షేమ పాలనకు నిదర్శనం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి.



**గుంటూరు, ఆగస్ట్ 01. ( (విజన్ ఆంధ్ర) ఇంచార్జ్ ).**
ఆంధ్రప్రదేశ్ లో పెన్షన్ లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు, సంక్షేమ పాలనకు నిదర్శనమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్ శ్రీనివాసరావుపేట 9వ లైన్‌లోని సాయితేజ అపార్ట్‌మెంట్ నుంచి నిర్వహించిన ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వయంగా పాల్గొని, లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా ఇంటి వద్దకే పెన్షన్ అందించే విధానాన్ని కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. సమాజంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. పెన్షన్ పథకం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల జీవితాల్లో ఆర్థిక భద్రతను కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోందని తెలిపారు.
ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు నేరుగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, సంక్షేమం మరియు అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## గుంటూరులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం.



**గుంటూరు, ఆగస్ట్ 01. ( (విజన్ ఆంధ్ర) ఇంచార్జ్ ).**
గుంటూరు శ్రీనివాసరావుతోటలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను డి ఎం హెచ్ ఓ కె.విజయలక్ష్మి ప్రారంభించారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు రోగనిరోధక శక్తిని పెంచి వ్యాధుల నుండి కాపాడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డా. శ్రీవల్లి, డిపిఎమ్ఓ డా. సుజాత, డిపిహెచ్ఎంఓ ఇంచార్జ్ డా. ప్రియాంక, వైద్యాధికారి డా. అఖిల్, డిపిఓ సైమన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.ద

## వర్ల రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేమూరి మైనర్ బాబు



**మంగళగిరి ఆగస్ట్ 01 (విజన్ ఆంధ్ర) (రిపోర్టర్)**
టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య జన్మదినం సందర్భంగా శనివారం విజయవాడలోని ఆయన నివాసంలో ఆత్మీయ వాతావరణంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు వర్ల రామయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు....ఈ సందర్భంగా వేమూరి మైనర్ బాబు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి వర్ల రామయ్య విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన ప్రజా సేవలో మరింత కాలం కొనసాగుతూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే భవిష్యత్తులో పార్టీతో పాటు ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించి, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకల అనిల్ కూచిపూడి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని

# ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్

**అనంతపురం, ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర) :**
భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారిఅభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది.

100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ చో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.




# జాతీయ మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షుడు

### మరోసారి బందెల దయాకర్ నియామకం

## మానవ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తా

**మంగళగిరి ఆగస్ట్ 01 (విజన్ ఆంధ్ర) (రిపోర్టర్)**
ప్రజల మానవ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తూ, హక్కులపై ప్రతి ఒక్కరిలో చైతన్యం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తాను అని జాతీయ మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షుడు బందెల దయాకర్ అన్నారు...గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బందెల దయాకర్ ను జాతీయ మానవ హక్కుల సంఘం జాతీయ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ కే.ఎస్. జ్యోతిశ్వరరెడ్డి జాతీయ అధ్యక్షుడుగా రెండవసారి నియమించారు..ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం, గుర్తింపు కార్డును అందజేశారు..ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ, వరుసగా రెండోసారి జాతీయ స్థాయిలో అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు కే.ఎస్. జ్యోతిశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల హక్కుల పరిరక్షణ, ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాలు, మహిళలు, చిన్నారుల హక్కుల కోసం నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకోవడంతో పాటు ఇతరుల హక్కులను గౌరవించే బాధ్యతను కూడా గుర్తించాలని ఆయన సూచించారు. మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టేందుకు ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, గౌరవం వంటి విలువలు బలపడాలంటే ప్రజల్లో హక్కులపై అవగాహన మరింత




పెరగాలని, హక్కులు తెలిసినప్పుడే బాధ్యతలు నెరవేరి సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు..

# ఏ ఎన్ యులో ఉచిత మొబైల్ రిపేరింగ్ శిక్షణ.

**గుంటూరు, ఆగస్ట్ 01. ( (విజన్ ఆంధ్ర) ఇంచార్జ్ ).**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సి ఎస్ ఆర్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ రిపేరింగ్ శిక్షణ కార్య క్రమం ఆగస్టు 10 నుంచి ప్రారంభం కానుంది. ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో మొబైల్ రిపేరింగకు సంబంధించిన ప్రాథమిక, ఆధునిక సాంకేతిక అంశాలపై నిపుణులు శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమం బ్రోచర్ను వీసీ గంగాధర్ శనివారం ఆవిష్కరించి, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు మరియు రోసా డైరెక్టర్ ప్రొఫెసర్ మురళీమోహన్, పాలకమండలి సభ్యులు ఆచార్య పి.సుధాకర్, డిస్టెన్స్ కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్ర, హయ్యర్ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ ఆచార్య జీ. రోశయ్య, ఓఎస్డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



### మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలకు శాశ్వత పరిష్కారం

# - వారం రోజుల అవగాహన కార్యక్రమం ప్రారంభం

### మండల న్యాయసేవా కమిటీ ఛైర్మన్, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి. విజయకుమార్ రెడ్డి




**సత్తెనపల్లి ఆగస్ట్ 01 (విజన్ ఆంధ్ర)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి మం డల న్యాయసేవా కమిటీ ఛైర్మన్, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి. విజయకుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న వారం రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్లో మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక ప్రజలకు మధ్యవర్తిత్వం ప్రాముఖ్యతపై కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్యానెల్ అడ్వకేట్ పాటిబండ్ల రవి, గుజ్జర్లపూడి సురేష్ మాట్లాడుతూ సివిల్ తగాదాలు, బ్యాంకు కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రెవెన్యూ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు తదితర కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చుని,
కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు అట్లూరి జ్యోతి, గోపయ్య పాల్గొని ప్రజలకు మధ్యవర్తిత్వ విధానం, ఉచిత న్యాయ సేవలు, న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది




## లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్.. పారదర్శక పంపిణీకి ప్రాధాన్యం: కమిషనర్

### 100 శాతం పింఛన్ల పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు.



**మంగళగిరి ఆగస్ట్ 01 (విజన్ ఆంధ్ర) (రిపోర్టర్)**
మంగళగిరితాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో సామాజిక భద్రత పింఛన్ల పంపిణీని సజావుగా, 100 శాతం పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. నగరపాలక సంస్థ కమిషనర్ అలీం భాషా శనివారం తెల్లవారుజామునే బ్యాంకుల నుంచి నగదు ఉపసంహరణ, వార్డు సచివాలయాలకు నగదు తరలింపు, లబ్ధిదారులకు పంపిణీ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కొప్పురావు కాలనీ సచివాలయం పరిధిలోని 8వ లైన్‌లో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పింఛన్ అందజేశారు...ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 12,788 మంది లబ్ధిదారులకు రూ.5,57,89,000 పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల కొత్తగా 11 మందికి పింఛన్లు మంజూరయ్యాయని, ఒక్క లబ్ధిదారుడూ పింఛన్‌కు దూరం కాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సచివాలయ, నగరపాలక సంస్థ సిబ్బందికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించి పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు..టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి,టీడీపీ పట్టణ అధ్యక్షుడు పడవల మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క అర్హుడూ పింఛన్‌కు దూరం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని తెలిపారు. సంక్షేమ పాలనలో భాగంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రతి నెలా ఒకటో తేదీనే సకాలంలో పింఛన్‌ను వారి ఇంటి వద్దకే అందించేలా పటిష్టమైన వ్యవస్థను అమలు చేస్తున్నామని చెప్పారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర పింఛన్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పారదర్శకంగా పంపిణీ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, సామాజిక భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పింఛన్ పంపిణీని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నామని తెలిపారు...కార్యక్రమంలో కూటమి నాయకులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్




**కర్నూలు, ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర) :**
భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారి అభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది.
100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ తో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

## ఆగస్టు 20, 21న రాష్ట్ర మహాసభలు..

# మంగళగిరిలో గోడపత్రాల ఆవిష్కరణ

**- ఆటో కార్మికుల హక్కుల సాధనకు ఐక్యమవుదాం**
**విశాఖ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**



**మంగళగిరి ఆగస్ట్ 01 (విజన్ ఆంధ్ర) (రిపోర్టర్)**
రాష్ట్రంలోని ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన లక్ష్యంగా ఆగస్టు 20, 21 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన గోడపత్రాలను శనివారం మంగళగిరిలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆగస్టు 20న వేలాది మంది ఆటో కార్మికులతో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. 21న రాష్ట్ర ప్రతినిధుల మహాసభలో ఆటో కార్మికుల సమస్యలు, భవిష్యత్ పోరాట కార్యాచరణపై కీలక తీర్మానాలు చేయనున్నట్లు చెప్పారు. ప్రమాదవశాత్తు మరణించిన ఆటో కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షల నష్టపరిహారం అందించే ప్రత్యేక భీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంగ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. 'వాహన మిత్ర' పథకం పునరుద్ధరణ, సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఈ-చలానాలకు సంబంధించిన జీవో నంబర్లు 21, 31 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుతో ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతిందని, వారికి ఆర్థిక భరోసాగా నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే భారీ చలానాలు, జరిమానాలను ఉపసంహరించి ఆటో కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేడ హనుమంతరావు, నియోజకవర్గ అధ్యక్షుడు నందం బ్రహ్మేశ్వరరావు, సహాయ కార్యదర్శి బాపనపల్లి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ ఎయిమ్స్ ఆటో యూనియన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి గోళ్ళ సుందర్రావు, ఎయిమ్స్ అంబులెన్స్ యూనియన్ అధ్యక్షుడు సుధీర్, కార్యదర్శి విజయ్, సభ్యులు దుర్గాప్రసాద్, లక్ష్మారెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞుడను : నరాల శెట్టి ప్రకాష్ రావు

**బాపట్ల ఆగస్టు 01 ( (విజన్ ఆంధ్ర) రిపోర్టర్)**
బాపట్ల మాజీ మున్సిపల్ చైర్మన్, బాపట్ల మాజీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఇంచార్జ్ చైర్మన్ గా ను,37 ఏళ్ల రాజకీ యంలో తనదైన శైలితో నడిచిన వ్యక్తి గా తెలుగుదేశం నాయకులు నరాల శెట్టి ప్రకాశరావు నిలిచారు. శనివారం నరాల శెట్టి ప్రకాశరావు 62 వ జన్మదినోత్సవ వేడుకలు తన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. నరాల శెట్టి జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ సభ్యులు, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పాల్గొని మాజీ చైర్మన్ చేత కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాపట్ల జర్నలిస్ట్స్ వెల్ఫ్ ర్ అసోసియేషన్ సభ్యులు, కాపు సంఘ నాయకులు. పలువురు సభ్యులు పుష్పగుచ్ఛలు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు పార్టీ శ్రేణులు, నాయకులు, అధికారులు, ప్రభుత్వ సిబ్బంది నరాల శెట్టి ప్రకాష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.





## గంజాయి వంటి మాదకద్రవ్యాలు నియంత్రణకు అధికారులంతా సమష్టిగా కృషి చేయాలి





**- మాదక ద్రవ్యాలకు బానిస లు కాకుండా యువతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉంది**

**బాపట్ల ఆగస్టు 01 ( (విజన్ ఆంధ్ర) రిపోర్టర్)**
గంజాయి వంటి మాదకద్రవ్యాలు నియంత్రణకు అధికారులంతా సమష్టిగా కృషి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లాస్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా యువతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. పట్టణ, గ్రామాలు, విద్యా సంస్థలలోనూ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గడచిన నెల రోజుల్లో 132 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. గ్రామాలలో ప్రజలను చైతన్య పరచాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇప్పటికే ఈగల్ పల్లె పాట పేరుతో 445 మందిని చైతన్య పరిచామన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు వినియోగించడానికి అనుకూలత ప్రాంతాలుగా 50 ఉన్నట్లు గుర్తించామని, అక్కడ సీసీ కెమెరాలు అవసరం అన్నారు. డి అడిక్షన్ సెంటర్లో సమర్థంగా నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలు గాకుండా యువతను కాపాడటం అధికారుల బాధ్యతగా వివరించారు. 15 డ్రోన్ కెమెరాలతో డ్రోన్ సర్వేలెన్స్ నిర్వహిస్తున్న తీరును పోలీసు అధికారులు వివరించారు. కాసో విధానం ద్వారా 55 ప్రాంతాలను చుట్టుపట్టి విస్తృతమైన తనిఖీలు చేశామని అధికారులు నివేదించారు. ఈ సమావేశంలో డి టి ఓ పరంధామ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, ఆర్డీవోలు, డీఎస్పీలు, కమిటీలోని అనుబంధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సేవా దృక్పథం అందరికీ ఆదర్శం : డా.సుందరాచారి.



**గుంటూరు, ఆగస్ట్ 01. ( (విజన్ ఆంధ్ర) ఇంచార్జ్ ).**
గుంటూరు మెడికల్ కళాశాల 1990 ఎంబీబీఎస్ పూర్వ విద్యార్థుల సేవలను ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి. సుందరాచారి అభినందించారు. వారి విరాళాలతో పాథాలజీ మ్యూజియం ఆధునికీకరణ, లెక్చర్ హాల్, వాక్-ఇన్ స్టోర్, రికార్డు గది పునరుద్ధరణ పనులు పూర్తయ్యా యని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు విద్యార్థులకు మెరుగైన బోధన వాతావరణం కల్పిస్తాయని, పూర్వ విద్యార్థుల సేవా దృక్పథం ఇతరులకు ఆదర్శమని ప్రశంసించారు.

## వాలీబాల్ పోటీల్లో జీఎంసీ కి రన్నరప్ స్థానం.



**గుంటూరు, ఆగస్ట్ 01. ( (విజన్ ఆంధ్ర) ఇంచార్జ్ ).**
డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నిర్వహించిన పీజీ అంతర్ కళాశాల క్రీడల్లో గుంటూరు మెడికల్ కళాశాల వాలీబాల్ జట్టు రన్నరప్ గా నిలిచింది. పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో ఈ పోటీలు జరిగాయి. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి. సుందరాచారి, ఇతర అధ్యాపకులు క్రీడాకారులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ట్రోఫీని ప్రిన్సిపల్ కు అందజేశారు.

## గ్రూప్-1 ట్రైనీలకు జిల్లా ఎస్పీ సూచనలు.




**గుంటూరు, ఆగస్ట్ 01. ( (విజన్ ఆంధ్ర) ఇంచార్జ్ ).**
గుంటూరు జిల్లా పోలీసు కార్యా లయంలో 2023 గ్రూప్-1 ట్రైనీ అధికారులకు ప్రాక్టికల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందల్ పాల్గొని శాంతిభద్రతలు, ప్రభుత్వ విధానాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై మార్గదర్శనం చేశారు. రాజకీయ ఒత్తిళ్లను అధిగమిస్తూ చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అంకితభావంతో సేవలందించే అధికారులుగా ఎదగాలని ట్రైనీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రమణమూర్తి, ఎస్ పి డి ఎస్ పి అలహరి శ్రీనివాస్, ఐటీ కోర్ సీఐ నిస్సార్ భాష, ఆర్ఐలు సురేష్ బాబు, శ్రీహరి రెడ్డి, కృష్ణయ్య, ట్రైనింగ్ సూపర్వైజర్ చిన్నబాబు,31 మంది ట్రైన్ అధికారులు పాల్గొన్నారు.

## గోరింటాకు రంగుల్లో ఆషాఢ సంబరాలు




**చౌటుప్పల్, ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర)**
ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని మార్కండేయ నగర్‌లో గల జేబీఎం ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుంటూ సంప్రదాయ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ గంగాపురం నిర్మల మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం తెలుగు సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. గోరింటాకు సౌందర్యానికి ప్రతీకగా నిలవడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. విద్యార్థినుల్లో మన సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు వారిలో స్నేహభావం, ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాపురం జంగయ్య, ఉపాధ్యాయులు మాధవి, రంజిత్, యువరాజు, స్వాతి, జ్యోతి, మమతతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల ప్రకారం యుద్ధ ప్రాతిపదికన లబ్ధిదారులకు నూరుశాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలి:

**- సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ అందించాలి:**
**- బాపట్ల లో ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ : కమిషనర్ హాసిని:**



**బాపట్ల ఆగస్టు 01 ( (విజన్ ఆంధ్ర) రిపోర్టర్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశాల మేరకు బాపట్ల పురపాలక సంఘ పరిధిలో శనివారం తెల్లవారుజాము నుంచే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ముమ్మరంగా సాగుతోంది. బాపట్ల పురపాలక సంఘ పరిధిలో 17వ వార్డు అక్బర్ పేట నందు మున్సిపల్ కమిషనర్ ఎం. హాసిని స్వయంగా లబ్ధిదారుల గృహాల వద్దకు వెళ్లి పెన్షన్ నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "ప్రభుత్వ ఆదేశాల ప్రకారం యుద్ధ ప్రాతిపదికన లబ్ధిదారులకు నూరుశాతం పెన్షన్ల పంపిణీ ఈ రోజే పూర్తి చేయాలి. సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ అందించాలని ఆదేశించారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి ఆంద్రెయ, రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్

**గుంటూరు, ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర) :**
భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారి అభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది. 100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ చో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.




# నల్ల మాడ మరియు కొండ్రవా రిపల్లిలోపెన్షన్ పంపిణీ

**ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాల్లో పాల్గొన్న ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు సభావత్ సోమ్లా నాయక్, తెలుగుదేశం నాయకులు.**





**నల్లమాడ, ఆగస్టు 1((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నల్లమాడ మండల కేంద్రంలో, అనంతరం కొండ్రవారిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు సభావత్ సోమ్లా నాయక్ హాజరై లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం నల్లమాడ మండల కేంద్రం మరియు కొండ్ర వారి పల్లి గ్రామంలో నిర్వహించిన "ఇంటింటికీ కూటమి డోర్ టు డోర్" కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని నాయకులు, అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా సభావత్ సోమ్లా నాయక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువుల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకొని పారదర్శకంగా పెన్షన్ల పంపిణీతో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ ఎంపీడీవో అంజనప్ప , మైలే శంకర, నల్లమాడ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, అరవింద్ బాబు, ఎం నరసింహులు, కొట్లో మంజూ రెడ్డి, మాజీ డైరెక్టర్ ఎం నరసింహులు,ఎం ఆంజనేయ రెడ్డి, డీలర్ రంగ రాజు, గట్ల దామోదర్, కే గంగులప్ప నాయుడు, ఎం లక్ష్మీనారాయణ, చంద్రా యుడు, పి ఉత్తప్ప, ఎన్ గంగులప్ప, పి శ్రీనివాసులు నాయుడు,కూటమి నాయకులు, మండల అధికారులు ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమమే ఎం.వి. రావు ఫౌండేషన్ లక్ష్యం

**చంద్రశేఖరపురం గిరిజన కాలనీలో చిన్నారులకు విద్యా సామాగ్రి పంపిణీ.**

**ఆత్మకూరు, ఆగస్టు 1 ((విజన్ ఆంధ్ర) విలేకరి)**
గిరిజన ప్రాంతాల్లో నివసించే చిన్నారుల సంక్షేమమే ఎం వి రావు ఫౌండేషన్ లక్ష్యమని ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ అన్నారు.
శనివారం కోట మండలం గూడలి పంచాయతీ పరిధిలోని చంద్రశేఖరపురం గిరిజన కాలనీలో విద్యను అభ్యసించే అంగనవాడి ప్రాథమిక పాఠశాల కేంద్రాల్లోని విద్యార్థినీ విద్యార్థులకు చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ వారి సౌజన్యంతో గిరిజన విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు.
గిరిజన వాడల్లో ఎంవీ రావు ఫౌండేషన్ అనునిత్యం వారి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఆ క్రమంలో భాగంగా చంద్రశేఖరపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల లో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులు అందరికీ పలకలు,నోట్సు, బలపాలు 25 మంది విద్యార్థిని విద్యార్థులకు గిరిజన కాలనీలో గ్రామస్తుల సమక్షంలో పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలోని అన్ని వర్గాల వారికి అమ్మవారు చికెన్ పాక్స్ లాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా ప్రతి ఒక్కరికి హోమియో మందులు పంపిణీ చేశారు.



ఆగస్టు రెండో తేదీ ప్రతిభావంతులకు పురస్కారం.ఆదివారం నెల్లూరు పట్టణంలోని రోటరీ క్లబ్ ఆవరణలో జాతీయస్థాయిలో ఆంధ్ర తెలంగాణ కర్ణాటక కేరళ ప్రాంతాలలోని అన్ని రంగాలలో ప్రతిభావంతులైన వారిని గుర్తించి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్వాతంత్ర సమరయోధుల పురస్కారాలు 2026 కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది ప్రతిభావంతులను కళాకారులను నాట్య మయూర్లను కళా రంగంలో వారిని సినీ రంగంలో వారిని నాటకం రంగంలో వారిని వివిధ ప్రతిభావంతులను గుర్తించి వారిని సన్మానిస్తున్నట్లు ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు.విద్యా సామాగ్రి పంపిణీ హోమియోపతి మందులు పంపిణీ కార్యక్రమంలో చంద్రశేఖరపురం గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్గీకరణతోనే మాదిగల జీవితాల్లో వెలుగు..

**వర్గీకరణతో విద్య, ఉద్యోగ,ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.**

**వర్గీకరణ అమలు రెండేళ్లు కావడంతో సంబరాలు..**





**ఓ డి చెరువు,ఆగస్టు 1,(విజన్ ఆంధ్ర)**
మాదిగల జీవితాల్లో వెలుగు వర్గీకరణతోనే అని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కత్తి ఆనంద్, నాగెల్ల బావన్న, రమణ, పలక గంగన్న,ఎర్ర దొడ్డప్ప జిల్లా సోషల్ మీడియా ప్రతినిధి జిల్లా సోషల్ మీడియా ప్రతినిధి శేఖర్ లు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 2024 ఆగస్టు ఒకటో తేదీ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్ తీర్పు వెల్లడిస్తూ ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ రాష్ట్రాలు వర్గీకరణ అమలు చేసుకునే అధికారం ఉందని ఏడుగురి సభ్యుల ధర్మాసనం కు తెలపడం సంతోషించ దగ్గ విషయమని తెలిపారు...
ఈ రెండేళ్లలో ఎస్సీ వర్గీకరణ తోనే ఫలాలు మాదిగలు సంపూర్ణంగా పొందే హక్కును కలిగార ని మూడు దశాబ్దాల మందకృష్ణ మాదిగ పోరాటానికి దక్కిన అతిపెద్ద విజయం అని తెలిపారు. వర్గీకరణ మాదిగలు సంపూర్ణంగా వినియోగించుకొని విద్య,ఉద్యోగ,సామాజిక ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్రదొడ్డి లక్ష్మీపతి, వంశి రెడ్డి పల్లి కిష్టప్ప, మేస్త్రి నరసింహులు, ఈశ్వరప్ప,వీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమికోన్నత పాఠశాల వెంకటరెడ్డి పల్లి పాఠశాలకు స్టీల్ ప్లేట్లు,బాటిల్స్ వితరణ





**పుట్టపర్తి, ఆగస్టు 1((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
మండల ప్రాథమికోన్నత పాఠశాల వెంకటరెడ్డి పల్లి ప్రధానోపాధ్యాయులు నారాయణస్వామి ఆధ్వర్యంలో పాఠశాల నందు చదువుతున్న 120 మంది విద్యార్థులకు పుట్టపర్తి వాస్తవ్యులు శ్రీశైలం గంగాధర్ గౌడ్, మరియు కేరళకు చెందిన మనోహర్ వారి బృంద సౌజన్యంతో పాఠశాలలో చదువుతున్న 120 మంది విద్యార్థులకు 180 రూపాయలు విలువచేసే స్టీల్ ప్లేటు ను 40 రూపాయలు విలువచేసే ప్లాస్టిక్ బాటిల్ను విద్యార్థులందరికీ ఉచితంగా అందించడం జరిగినది. ఈ సందర్భంగా మనోహర్ బృందం వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా దివ్య ఆశీస్సులతో మేమందరం ఇలాంటి సేవా కార్యక్రమాలను పలు ప్రాంతాలలో చేస్తున్నామని తెలియజేశారు విద్యార్థులు ఈ సేవలను వినియోగించుకుని భవిష్యత్తులో మంచి భారత పౌరులుగా వివిధ రంగాలలో స్థిరపడాలని కోరుకున్నారు. మనోహర్ బృందం చేత శ్రీ సత్య సాయి బాబాకు సంబంధించిన భజన పాటలను గానం చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మనోహర్ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజ మేడం భారతి, కరుణ, రేష్మ,ఆనందమ్మ,నరేష్ బాబు చంద్ర, ఎస్ ఎం సి.చైర్మన్ రవి తదితరులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్. టెక్. ఫుడ్ టెక్నాలజీలో అన్నమయ్య జిల్లా కలికిరి విద్యార్థికి గోల్డ్ మెడల్

**కలికిరి, ఆగస్టు1((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
అన్నమయ్య జిల్లా కలికిరికి చెందిన రెడ్డి సుమియ విద్యార్థికి గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీ ఎమ్. టెక్. ఫుడ్ టెక్నాలజీలో యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన రెడ్డి సుమియాకు గోల్డ్ మెడల్ తో సత్కరించినది.శనివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన 14వ స్నాతకోత్సవ కార్యక్రమం లో యూనివర్సిటీ ఛాన్సలర్, వైస్ ఛాన్సెలర్ ఎమ్. టెక్. ఫుడ్ టెక్నాలజీ ప్రాసెసింగ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ పట్టాతో పాటు బంగారు పథకం ప్రధానం చేశారు.
ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, అటర్నీ జనరల్ ఆఫ్ ఇండియా శ్రీ వెంకటరమణి , నాటికో ఫార్మా సి. ఈ. ఓ.చైర్మన్ రాజీవ్ నన్నపనేని, మ్యూజిక్ డైరెక్టర్ మణి శర్మ, గ్రీన్ కో వ్యవస్థపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ కుల్లి, సి. ఈ. ఓ. మేఘన, ప్రొఫెసర్ కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.రెడ్డి సుమియ తండ్రి మహమ్మద్ రఫీ అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచు ప్రస్తుత యాంత్రిక జీవనంలో సురక్షితమైన, కల్తీలేని ఆహారం అందరికి అవసరం అనే దిశగా లక్ష్యం సాధించాలంటే ఫుడ్ టెక్నాలజీ కోర్సులు విద్యార్థులకు మరింత చేరువ కావాలన్నారు ఆదిశగా జీవనసైలి లో మార్పులు అవసరం అన్నారు. తమ కూతురు స్వర్ణ పథకం సాధించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ శుభ సందర్భం మా కుటుంబం గర్వించదగ్గ సమయం అన్నారు.







గతం లో కలికిరి జే. ఎన్. టి యూ ఇంజనీరింగ్ కళాశాల లో రెడ్డి సుమియ బి. టెక్. ఫుడ్ టెక్నాలజీ కోర్స్ లో 2024 సంవత్సరములో డిస్టింక్షన్ లో పట్టా పొందినారు.కుటుంబ సభ్యులు, బంధువులు, కళాశాల ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సహచర విద్యార్థులు సుమియ కు శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు .

# జాబ్ మేళా 3 మరియు 4వ తేది ల లో శ్రీసత్య సాయి జిల్లా పెనుగొండ సమీపంలోని కియా లో ఆగష్టు 3మరియు 4, న జాబ్ మేళా

**కౌశలం పోర్టల్ లో నమోదు చేసుకున్న జిల్లా లోని యువతీ యువకులు సద్వినియోగ పరచుకోవాలి- జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ ఐ ఎ ఎస్ .**

**పుట్టపర్తి, ఆగస్టు 1((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
కౌశలం పోర్టల్ లో రిజిస్టర్ చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు ఆగష్టు 3 మరియు 4 వ తేదీన పెనుకొండ సమీపంలోని కియా ఇండియా నందు జాబ్ మేళా నిర్వహించటం జరుగుతుంది.నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో కియా ఇండియా కంపెనీ ప్రతినిధులు పాల్గొంటున్నారనీ, వాటి ద్వారా జిల్లాలోని కౌశలం పోర్టల్ నమోదు చేసుకున్న నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు డిప్లొమా , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలియజేశారు.దీనిలో భాగంగా కియా సంస్థ వారు, QUESS Corp వారి ఆధ్వర్యంలో NAPS ట్రైనీలుగా తీసుకుంటారని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్ మరియు ఒరిజినల్, ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9876543210 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు.

# కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వినతి



**ఓ డి చెరువు,ఆగస్టు1,(విజన్ ఆంధ్ర)**
వైద్య ఆరోగ్యశాఖలో గత కొన్ని ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధకరించి వారి సమస్యలను సత్వరమే తీర్చాలని రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు శనివారం డిఎం అండ్ హెచ్ ఓ బేగం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ కో కన్వీనర్ నరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం కాంట్రాక్ట్ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించి వారి సమస్యలను ఈనెల 20 లోపు పరిష్కరించే పక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమానికి శ్రీకారం చుకుతామని ముందస్తు సమాచారం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉష గాయత్రి,మహబూబ్ బాషా,స్రవంతి, మనోహర్, బాలకృష్ణారెడ్డి, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరు ,వి.వి. నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**లబ్ధిదారులకు ఇంటి వద్ద పెన్షన్లు అందజేసిన బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుష్పరెడ్డి**



**తిరుపతి రూరల్, ఆగస్టు 1((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు వి.వి. నగర్‌లో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక నాయకురాలు, బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుష్పరెడ్డి పాల్గొన్నారు. సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందజేశారు.ఈ సందర్భంగా పుష్పరెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల 1వ తేదీన ఇంటి వద్దకే పెన్షన్లు అందజేయడం వల్ల అవ్వాతాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని అన్నారు. అలాగే శ్రీహరి నిలయం అపార్ట్‌మెంట్‌లోని లబ్ధిదారులకు కూడా పెన్షన్లు పంపిణీ చేసి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు తెలిపారు.ప్రజలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై సానుకూలంగా స్పందిస్తూ, పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని వెల్లడించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా అందిస్తోందని, దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పుష్పరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్‌డీఏ కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డ సంపూర్ణ మానసిక వికాసం తల్లిపాల తోనే సాధ్యం :డా:శ్రీగిరీష డా:చంద్రశేఖర్





**తలుపుల, ఆగస్టు 1((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
తల్లి ప్రసవించిన అర్ధ గంటలోపు పసుపు పచ్చని రంగులోని చిక్కటి ముర్రుపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అమృతం లాంటివని పి.హెచ్.సి తలుపుల ప్రదానవైద్యాధికారులు డా:శ్రీగిరీష మరియు డా:చంద్రశేఖర్ నాయక్ సంయుక్తంగా తెలిపారు. తల్లిపాలు వారోత్సావాల్లో బాగంగా శనివారం బండ్లవంక లో నిర్వహించిన కార్యక్రమంలో పాలిచ్చు తల్లులకు,గర్భిణిస్త్రీలకు తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. తల్లి పాలు బిడ్డ శరీరానికే కాకుండా తన మెదడుకు కూడా పోషణను ఇస్తుందని,తల్లి బిడ్డకు అనేక ప్రయోజనాలు చేకూరే తల్లిపాలు, మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారం అని, ఇవి శిశువును నిమోనియా, అతిసారా వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడే యాంటీబయాటిక్ లాగా సహకరిస్తాయని, తల్లిపాలు పిల్లల మేధస్సును మెరుగుపరచడంలో సహాయపడుతుందని,కావున తల్లి పాలకు లేదు ప్రత్యామ్నాయం ప్రతి బిడ్డకు తల్లి పాలు అందేలా చేయడం మన సంకల్పమని అధికారులు తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య, పిహెచ్ఎన్. కుసుమ, పర్యవేక్షకులు నాగమ్మ, ఏఎన్ఎం భార్గవి, లక్ష్మి, సిహెచ్ఓ చంద్రకళ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జానకంపల్లిలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



**బుక్కపట్నం,ఆగస్టు,1((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం, జానకంపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ పాల్గొని లబ్ధిదారులకు నేరుగా పింఛను నగదును అందజేశారు. ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ స్వయంగా లబ్ధిదారుల గృహాలకు వెళ్ళి పింఛను సొమ్మును పంపిణీ చేశారు. జనకంపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా పింఛన్లు అందాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో, పారదర్శకంగా ఇంటి వద్దకే పింఛను సొమ్మును అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి, వారి యోగక్షేమాలను మరియు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసయ్య,స్థానిక మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేవూరు గ్రామంలో పింఛన్లు పంపిణీ

## డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న (విజన్ ఆంధ్ర) మండల టిడిపి అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి





**ఆత్మకూరు ఆగస్టు 1 ((విజన్ ఆంధ్ర) విలేకరి)**
,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల ప్రకారం, (విజన్ ఆంధ్ర) మండలం రేవూరు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా ఫించ్చన్లు కార్యక్రమం మరియు కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో (విజన్ ఆంధ్ర) మండల టిడిపి అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి పాల్గొన్ని ఇంటింటికీ వెళ్ళి అభివృద్ధి సంక్షేమం కర్ర పత్రాలను ప్రజలకు ఇచ్చి వాటిని వారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా (విజన్ ఆంధ్ర) మండల టిడిపి అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి మాట్లాడుతూ
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నాయకత్వంలో (విజన్ ఆంధ్ర) మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మునుపు ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేశారని,ఈ రెండు సంవత్సరాల అభివృద్ధి సంక్షేమాల గురించి మెట్టుకూరు కృష్ణారెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి తో పాటు రేవూరు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు మన్యం రవి రెడ్డి, సన్నపరెడ్డి పెంచల్ రెడ్డి,కోటంరెడ్డి నరసింహారెడ్డి, శ్రీనివాస నాయుడు బి.ఎల్.ఏలు, గున్నప్రసాద్ రేవూరు రవి శంకర్ ,ఎంతటి పెంచల లక్ష్మమ్మ పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ మరియు డోర్ టు డోర్ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. వృద్ధులు, విధవులు, వికలాంగులు వంటి అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ అందించడం టీడీపీ ప్రభుత్వ ప్రత్యేకతగా నిలిచింది.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

# బాలింతలకు, రోగులకు నిరుపేదలకు బ్రెడ్ పండ్లు వాటర్ బాటిల్ పంపిణీ



**గూడూరు, ఆగస్టు 1((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ బాలింతలకు రోగు లకు బ్రెడ్ పండ్లు వాటర్ బాటిల్ బిస్కెట్లు మా ట్రస్ట్ సభ్యులు సొంత నిధులతో పంపిణీ. ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ వెంకట్ చలపతి చేతుల మీదగా పేద ప్రజలకు పంపిణీ. డాక్టర్ వెంకట చలపతి మాట్లాడుతూ:- ఈరోజు ఈ కార్యక్రమానికి రావడం నాకు చాలా సంతోషంగా ఉందని అలాగే కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను రెండు సంవత్సరముల నుంచి హాస్పిటల్ కి వచ్చే వృద్ధులకు నిరుపేదలకు వారుకి పేద ప్రజల పట్ల ఉన్న ప్రేమ, ఆప్యాయత ఆ ట్రస్ట్ ఎదుగుదలకి దోహదపడుతుందని ఈ ట్రస్టు పది కాలాలు పాటు ఉండాలని అలాగే రాబోయే రోజుల్లో కూడా ఈ కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేయాలని అన్నారు..
ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ:- ఈరోజు ప్రభుత్వ హాస్పిటల్ నందు బాలింతలకు రోగిలకు నిరుపేదలకు బ్రెడ్ పండ్లు వాటర్ బాటిల్ బిస్కెట్స్ పంపిణీ చేయడం ఆ దేవుడు ఆశీస్సులు మీ అందరి దీవెనతో ఇంకా ఎన్నో ఇలాంటి కార్యక్రమాలు చేస్తాము.ఈ కార్యక్రమంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు,ఉపాధ్యక్షుడు అత్తి మంజరి గోపాల్, పేయ్యల రమణయ్య, పిరిమేటి చెంచయ్య, కోడి శివ, హాస్పిటల్స్ సిబ్బంది సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్

**చిత్తూరు, ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర) :**
భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారి అభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల




అంశాలను కలుపుతుంది.

100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ చో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమం లో ప్రజల నుంచి అనూహ్య స్పందన





## కప్పలబండ లో పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బర్త్డే సందర్భంగా కప్పలబండ లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న టీడీపీ కుటుంబ సభ్యులు

**పుట్టపర్తి :1((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
ప్రతి నెల ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుగుతుండగా, ప్రతి అవ్వాతాత ముఖంలో ఆనందాన్ని చూడటం ఎంతో సంతోషంగా ఉందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు.
శనివారం పుట్టపర్తి మండలం కప్పలబండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లకు పైగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసమే కేటాయించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.
ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 5వ తరం ఫైటర్ జెట్ యూనిట్ పరిశ్రమ ఏర్పాటుతో నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని, త్వరలో ఆమడగూరు ప్రాంతంలో భారీ రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కానుందని చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గానికి లక్షల కోట్ల పెట్టుబడులు, వేలాది ఉద్యోగ అవకాశాలు లభించి యువతకు ఉపాధి కలుగుతుందని ఎమ్మెల్యే వివరించారు.ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు స్వాగతిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదినం సందర్భంగా కప్పలబండ గ్రామంలో అడుగడుగునా టీడీపీ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో ఎమ్మెల్యే గా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రజా ప్రతినిధులు రాష్ట్ర డైరెక్టర్లు వలిపి శ్రీనివాసులు,యశోద రాయుడు ,సహకార సొసైటీ అధ్యక్షులు విజయకుమార్ ,రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ పెద్దన్న ,చంద్రశేఖర్ ,శ్రీనివాసులు ,గోపాల్ ,నారాయణ స్వామి, నాగరాజు , మాధవి,రాధా, భాగ్య లావణ్య, మణి మాల,జ్యోతి, శ్యామల ఇతర మహిళా కార్యకర్తలు,టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లచెరువు మండలం వీవర్స్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## డోర్ టు డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొనడం





**నల్లచెరువు, ఆగస్టు 1((విజన్ ఆంధ్ర) ప్రత్యేక ప్రతినిధి)**
శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు మండలం వీవర్స్ కాలనీలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు స్వయంగా వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు సామాజిక భద్రత కల్పించడంలో అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన జీవనం అందించాలనే సంకల్పంతో ఎన్టీఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.
అనంతరం కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.
ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, నియోజకవర్గ పరిశీలకులు చెంచయ్య నాయుడు, నల్లచెరువు మండల నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శ్రీ పాలపాటి దీన్నే ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్





**నల్లచెరువు, ఆగస్టు 1((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
శ్రావణ మాస మహోత్సవాల విజయవంత నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన చేసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు మండల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పాలపాటి దీన్నే ఆంజనేయస్వామి ఆలయాన్ని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏటా నిర్వహించే శ్రావణ మాస మహోత్సవాల ఆహ్వాన పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆలయ అధికారులు, గ్రామ పెద్దలు, మండల నాయకులు, భక్తులతో కలిసి శ్రావణ మాస మహోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రావణ మాస మహోత్సవాలకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల సూచనల మేరకు అన్నదాన కేంద్రం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి, అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, నియోజకవర్గ పరిశీలకులు చెంచయ్య నాయుడు, ఆలయ అధికారులు, గ్రామస్తులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

The imprint line should be printed legibly as Printed by Published by JAKKULA NARENDER on behalf of JAKKULA NARENDER, printed at and published at 76-6-01 BHATSING ROAD CHATIYNA APTS NEAR SWATHI CENTER BHAVANIPURAM VIJAYAWADA editor JAKKULA NARENDER.